స్త్రీలను గౌరవించే చోటే అభివృద్ధి

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు సత్కారం

స్త్రీలను ఎక్కడ గౌరవిస్తారో అక్కడ అభివృద్ధి సాధ్యమని నరసన్నపేట, పాతపట్నం ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, పలువురు వక్తలు అన్నారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోన్ని అన్ని మండలాల్లో గల ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా ప్రజాప్రతినిధులను, ఉద్యోగులను సత్కరించారు. పలుచోట్ల న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: అచ్చుతాపురంలో మహిళా వేతనదారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న వెలుగు సిబ్బంది



నరసన్నపేట: వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో కేక్ కట్ చేస్తున్న మహిళా వైద్యులు, సిబ్బంది



మెళియాపుట్టి: పోలీస్ స్టేషన్ వద్ద హోంగార్డ్ లక్ష్మిని సత్కరిస్తున్న ఎస్ఐ, రాజేష్, పోలీసులు



సారవకోట: ఎంఎంఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ ఎం.వి.రమణ



పోలాకి: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐకేపీ సిబ్బంది, మహిళలు



బూర్జ: పెద్దపేట ఆర్డ్స్ సంస్థ కార్యాలయంలో మాట్లాడుతున్న ఆమదాలవలస కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి



జలుమూరు : ఐకేపీ కార్యాలయంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ఏసీ కొండలరావు



ఆమదాలవలస: మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కమిషనర్ కె.అప్పలనాయుడు, మెప్మా సిబ్బంది



పొందూరు: ఐకేపీ అకౌంటెంట్‌ను సన్మానిస్తున్న ఏపీఎం శ్యామలరావు, తదితరులు



కొత్తూరు: చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అప్పారావు



నరసన్నపేట: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న స్వయం శక్తి సంఘాల ప్రతినిధులు

క్లుప్తంగా

90 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పొందూరు: స్థానిక సత్యసాయి సేవా మందిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 90 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ సురేష్, అప్పలరాజు వైద్య సేవలందించారు. 31 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి విశాఖకు తరలించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాధవ్‌కు మద్దతుగా నిలవాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

కొత్తూరు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవన్ మరోసారిగా గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.ఉమామేశ్వరరావు కోరారు. కొత్తూరులోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే మాధవ్‌ను గెలిపిస్తాయన్నారు. పట్టభద్రులు మాధవ్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి గాంధీ, మండల కన్వీనర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



మొక్కలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ నాగేశ్వరరావు

సరుబుజ్జిలి: మొక్కలు అధికంగా నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు తెలిపారు. రొట్టవలస గ్రామానికి చెందిన సాయి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (సార్డ్స్) అందించిన మొక్కలను కొత్తకోట గ్రామ సచివాలయం ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. భావితరాల మనుగడ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద మొక్కలు నాటాలని కోరారు. సార్డ్స్ డైరెక్టర్ తాడేల రాజారావు, గుడ్ వే ఫౌండేషన్ అధ్యక్షురాలు బూరగాపు ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు



అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

హిరమండలం: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి సింహాద్రి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వేతో మేలు



సర్వే వివరాలు నమోదు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఎల్.ఎన్.పేట: సమగ్ర భూ రీసర్వేతో రైతులకు మేలు జరుగుతుందని మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య అన్నారు. మండలంలోని ముంగెన్నపాడు రెవెన్యూ గ్రామంలో బుధవారం భూ సర్వే చేపట్టారు. ఈ గ్రామానికి చెందిన రైతులు సర్వే సిబ్బందికి భూముల వివరాలను సమర్పించి సహకరించాలని సూచించారు. భూములు రైతులు సాగులో ఉన్నప్పటికీ రెవెన్యూ రికార్డుల్లో నమోదైన తప్పులను సరిచేయటం జరుగుతుందన్నారు. వందల ఏళ్ల క్రితం నుంచి రీసర్వే చేయకపోవడంతో చాలా చోట్ల భూ సమస్యలు ఉన్నాయన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే చేపడుతుందన్నారు. గ్రామ సచివాలయ సర్వేయర్లు వి.బాలకృష్ణ, రమ్య, వీఆర్వో రాంబాబు, రెవెన్యూ సిబ్బంది, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చక్రతీర్థ స్నానాలు



జలుమూరు: వంశధార నదిలో స్వామివారి విగ్రహాలకు చక్రతీర్థ స్నానాలు చేస్తున్న అర్చకులు



కొత్తూరు: హరిదాసు కోనేరులో అయ్యప్ప స్వామికి చక్రతీర్థ స్నానాల్లో పాల్గొన్న భక్తులు

జలుమూరు: డోలోత్సవం పురస్కరించుకుని శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్థ స్నానాలు వంశధార నదిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్వతీపరమేశ్వర ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అనంతరం స్వామివారి విగ్రహాలను ఆలయంలో యథాస్థానంలో ఉంచి పూజలు నిర్వహించారు. ఈఓ. పి.ప్రభాకరరావు ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

కొత్తూరు: మండల కేంద్రంలో అయ్యప్ప జన్మదినం సందర్భంగా బుధవారం స్వామి చక్రతీర్థ స్నానాలు ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి హరిదాసు కోనేరు వరకు ఉత్సవ విగ్రహాన్ని తిరువీధి చేపట్టారు. కోనేరులో చక్రతీర్థ స్నానాలు చేశారు.

ముగిసిన డోలోత్సవం..

కొత్తూరు మండలంలోని గూనభద్రలో నిర్వహించిన డోలోత్సవాలు బుధవారంతో ముగిశాయి. రాధాకాంతాస్వామి ఆలయం వద్ద మూడు రోజుల పాటుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు తిరువీధి చేపట్టారు. గూనభద్ర రిజర్వాయర్‌లో స్వామివారి చక్రతీర్థ స్నానాలు ఆచరించారు.

స్పీకర్‌ను కలిసిన అవనాపు విక్రమ్



ఏపీ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాంను శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం, అల్లూరిసీతారామరాజు జిల్లాలకు వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన అవనాపు విక్రమ్ బుధవారం ఆమదాలవలసలో కలిశారు. స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. తనకు బాధ్యతలను అప్పగించినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా విక్రమ్‌ను స్పీకర్ అభినందించారు. శ్రీకాకుళం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెంటాడ స్వరూప్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

– ఆమదాలవలస

ఆనందాల హోలీ

హోలీ సంబరాలు బుధవారం మిన్నంటాయి. యువతీయువకులు, చిన్నారుల కేరింతలతో ఆనందాలు వెల్లివిరిశాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా ముఖానికి రంగులద్దుకుని, సంతోషంగా వేడుకలు నిర్వహించారు. పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది.

–సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: అనాథ ఆశ్రమంలో పిల్లలతో హోలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: చెన్నయవలసలో రంగులు పూసుకుంటున్న యువత



హిరమండలం: మండల కేంద్రంలో సందడి చేస్తున్న యువత



పాతపట్నం: రంగులు అద్దుకుంటున్న చిన్నారులు



కొత్తూరు: రంగులు రాసుకుంటూ సందడి చేస్తున్న చిన్నారులు



సారవకోట: హోలీ ఆడుతున్న చిన్నారులు

సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు ఓటర్లను కోరారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ బుధవారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: గోనెపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న కోట గోవిందరావు



ఎల్.ఎన్.పేట: కోవిలాంలో ప్రచారం నిర్వహిస్తున్న మల్లేశ్వరావు, పార్టీ నాయకులు



కొత్తూరు: మెట్టూరు పునరావాస కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస రూరల్: చిట్టివలసలో ప్రచారం చేస్తున్న తమ్మినేని శ్రీరామ్మూర్తి, నాయకులు



బూర్జ: గుత్తావల్లి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: శివనగర్ కాలనీలో నమూనా పత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాతపట్నం: పాతపట్నంలో ఓటర్లకు నమూనా పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



విత్తన గుళికల తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయం సిబ్బంది

కొత్తూరు: ఖరీఫ్, రబీ పంటలు సాగుచేసిన తరువాత రెండు నెలలపాటు ఎటువంటి పంటలు వేయకుండా విడిచిపెట్టడం వల్ల భూమిలో ఉన్న పంటలకు అనుకూలించే సూక్ష్మజీవులు మృతి చెందడంతో సారం కోల్పోతుందని ప్రకృతి వ్యవసాయం ఏడీఏ బాబాజీ తెలిపారు. మండలంలోని మాకవరంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. 360 రోజులు పాటు పంటలు సాగు చేసుకోవాలన్నారు. విత్తన గుళికల తయారు చేసే విధానాన్ని రైతులకు వివరించారు. మాకవరం సర్పంచ్ గార భాస్కరరావు, ఎంటీ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సిద్ధం

హిరమండలం: మేజర్ పంచాయతీ హిరమండలం-2 ఎంపీటీసీ స్థానానికి సంబంధించిన ఓటర్ల తుది జాబితాను అధికారులు సిద్ధం చేశారు. 3,260 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబితాలను అధికారులు ఆయా కార్యాలయాల్లో వేలాడిదీశారు. ఎన్నికలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వాలి ఉంది. కొద్దిరోజుల కిందట హిరమండలం-2 ఎంపీటీసీ, హిరమండలం పంచాయతీ వార్డు మెంబర్ స్థానాల కు వెలమల బాలరాజు పోటీ చేసి రెండు ఎన్నికల్లోనూ విజయం సాధించారు.ఉపసర్పంచ్‌గా కూడా ఎన్నికయ్యారు. ఎంపీటీసీ స్థానానికి బాలరాజు రాజీనామా చేశారు. ఎంపీటీసీ స్థానానికి ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఓటర్ల జాబితాను ఎంపీడీఓ బి.శైలజ ప్రచరించారు. దీనిపై అభ్యంతరాలు, సూచనలు తెలుసుకు నేందుకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎటువంటి అభ్యంతరాలు రాలేదని ఎంపీడీఓ తెలిపారు.

నేటి నుంచి పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు

కొత్తూరు: ఈ నెల 9 తేదీ నుంచి 18వ తేదీ వరకు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈఓ రాంబాబు బుధవారం తెలిపారు. ప్రశ్నపత్రాలు ఎమ్మార్సీ నుంచి ఆయా పాఠశాలల హెచ్ఎంలు పరీక్షలకు ఒక గంట ముందు వచ్చి తీసుకువెళ్లాలన్నారు. ఈ ప్రశ్నపత్రాలను జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు తయారు చేసినట్లు చెప్పారు.